ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -150 పేజీలు - 08 వెల - 04/- గురువారం 20 మార్చి 2025

# వైకాపాకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

రాజీనామా పత్రం స్పీకర్‌కు అందచేత

- పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన



2లో

# ప్రత్యేకంగా ఒక భాషను ఏ రాష్ట్రం పైనా బలవంతంగా రుద్దడం లేదు: కేంద్రం

మూడు భాషలను ఆయా రాష్ట్రాలు, ప్రాంతాలు, విద్యార్థులే నిర్ణయించుకోవాలని వెల్లడి





# ఏపి అభివృద్ధికి సహకారం అందించాలి

## బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య కీలక ఒప్పందం....

- చంద్రబాబును ప్రశంసించిన బిల్ గేట్స్
- ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన
- బిల్ గేట్స్ తో కీలక సమావేశం
- కీలక రంగాల్లో సహకారంపై లోతైన చర్చ
- ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరువర్గాలు

న్యూఢిల్లీమార్చి 19 ఆంధ్ర ప్రగతి:

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ- అయ్యారు. దిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్‌గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.మిగతాది 2లో...



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదురింది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో కూడుకున్న, విస్తరించదగిన పరిష్కారాలను అనుసంధానించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి దిశగా ఇరువురు అనేక అంశాలపై లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి.ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక సహకారానికి రూపకల్పన చేస్తుంది. దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన భాగస్వాములకు, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో వివిధ ప్రయోజనాల కోసం గేట్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య విశ్లేషణ, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం జరుగుతుంది.

# రూ. 3 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్

- శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క
- సభలో ఉప ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగం
- సుస్థిర అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని వ్యాఖ్య



మార్చి 19 ఆంధ్ర ప్రగతి:

తెలంగాణ శాసనసభలో ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ భట్టి విక్రమార్క ప్రసంగించారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.మిగతాది 2లో...



2లో

# పర్యావరణహిత రవాణాకు పెద్దపీట.

- అశోక్ లేలాండ్ బస్ తయారీ యూనిట్ ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- విజయవాడ సమీపంలో అశోక్ లేలాండ్ బస్సు కర్మాగారం ప్రారంభం
- 75 ఎకరాల్లో డీజిల్, ఎలక్ట్రిక్ బస్సుల తయారీ.

# క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

## ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్
## వైద్య పరీక్షల కోసం తరలింపు

ఫ్లోరిడా,మార్చి 19 ఆంధ్ర ప్రగతి:

ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు

తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. మిగతా2లో...



# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

- గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు
- అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్
- మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



# నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థ పతనం



- గత ప్రభుత్వ హయాంలో దిగజారిన ప్రమాణాలు
- టీచర్ల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం నిషేధం
- నాణ్యమైన విద్యను అందించేలా పక్కాగా చర్యలు
- మండలిలో విద్యావ్యవస్థపై వాడీవేడీ చర్చ
- మంత్రి లోకేశ్, బొత్స మధ్యమాటల యుద్ధం

అమరావతి,మార్చి 19 ఆంధ్ర ప్రగతి:

పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, 'నాడు-నేడు' పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ అన్నారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారుమిగతాది 2లో...



# క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

(మొదటి పేజీ తరువాయి)

కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ- సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాండ్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాండ్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భూమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండింగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు. వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితిని నానా వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే కుటుంబ సభ్యులు వారిని కలుసుకునేందుకు అనుమతిస్తారు. ఇక అంతరిక్షంలో వ్యోమగాముల అనుభవాలను కూడా నాసా రికార్డు చేయనుంది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎదురైన సవాళ్లు, అనుభవాలు వంటివన్నీ తెలుసుకుని నాసా అధికారులు రికార్డు చేసుకుంటారు. చివరిగా వ్యోమగాములను తమ కుటుంబసభ్యులను కలుసుకునేందుకు అనుమతి ఇస్తారు. భూమ్మీదకు వచ్చాక తాను ముందుగా కుటుంబసభ్యులతో పాటు పెంపుడు శునకాలను కూడా చూడాలనుకుంటున్నట్టు- సునీతా విలియమ్స్ ఇటీవల పేర్కొన్నారు. గతేడాది బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కోసం వెళ్లిన ఇద్దరు వ్యోమగాముల సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే తొమ్మిది నెలల పాటు- చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

# బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయంలో, ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టనున్నారు.కాగా, గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలనే తన నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా, ఈ అవగాహన ఒప్పందం ద్వారా వచ్చే ఫలితాలు మన రాష్ట్రానికి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.డేటా ఆధారిత ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రశంసించారు. "మా భాగస్వామ్యం యొక్క సామర్థ్యం ప్రోత్సాహకరంగా ఉంది. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తక్కువ ఖర్చుతో, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన రోగ నిర్ధారణలు, వైద్య పరికరాలను అందించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య వంటి కీలక రంగాలను పరిష్కరించడానికి ఏఐ, సాంకేతిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా ఆదర్శంగా నిలవవచ్చు" అని బిల్ గేట్స్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# రూ. 3 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాలనను అందిస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చెప్పిన 'నీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో.. నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో' అనే మాటలను పాటిస్తూ తమ ప్రభుత్వం ముందుకెళుతోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు జవాబుదారీతనం.. సుపరిపాలన అందించడంలో సఫలీకృతమయ్యామని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని, ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాము తాకట్టు పెట్టలేదన్నారు.

# ప్రత్యేకంగా ఒక భాషను ఏ రాష్ట్రం పైనా బలవంతంగా రుద్దడం లేదు: కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)


ఏ రాష్ట్రం పైనా ప్రత్యేకంగా ఒక భాషను బలవంతంగా రుద్దడం లేదని కేంద్ర సహాయ మంత్రి సుకాంత మజుందర్ వెల్లడించారు. త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోన్న నేపథ్యంలో ఈ అంశం రాజ్యసభలో చర్చకు వచ్చింది.

ఈ సందర్భంగా సుకాంత మజుందర్ మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) లో భాగంగా విద్యార్థులు నేర్చుకోవాల్సిన మూడు భాషలను ఆయా రాష్ట్రాలు, ప్రాంతాలు, విద్యార్థులే నిర్ణయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్రాలపై ఒక భాషను బలవంతంగా అమలు చేయడమనే ప్రశ్నే తలెత్తదని ఆయన స్పష్టం చేశారు.త్రిభాషా సూత్రంలో మూడు భాషల్లో రెండు భారతీయ భాషలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ నిబంధనలు, రాష్ట్రాల ఆకాంక్షల మేరకు త్రిభాషా సూత్రాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బహు భాషావాదాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా త్రిభాషా సూత్రం అమలు కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# పర్యావరణహిత రవాణాకు పెద్దపీట.

## అశోక్ లేలాండ్ బస్ తయారీ యూనిట్ ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్



అమరావతి,మార్చి 19 ఆంధ్ర ప్రగతి:
ఏపీ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు విజయవాడ సమీపంలోని మల్లవల్లిలో అత్యాధునిక అశోక్ లేలాండ్ బస్సు తయారీ కర్మాగారాన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ ద్వారా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతోందని వెల్లడించారు. 75 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ కర్మాగారం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక మైలురాయి కానుందని లోకేశ్ పేర్కొన్నారు. ఇక్కడ డీజిల్ మరియు ఎలక్ట్రిక్ బస్సులు ఉత్పత్తి చేస్తారని.... అశోక్ లేలాండ్ ప్లాంట్ ద్వారా ఉద్యోగాల కల్పన జరుగుతుందని, నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సాహం లభిస్తుందని లోకేశ్ వెల్లడించారు. పర్యావరణ అనుకూల రవాణాకు ఊతమిస్తూ, ఆంధ్రప్రదేశ్ కోసం స్విచ్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సును స్వీకరించడం జరిగిందని... ఇది సుస్థిర రవాణా దిశగా ఒక పెద్ద ముందడుగు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అశోక్ లేలాండ్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

**గోకుల్ మిషన్ కింద**
**రూ.3,400 కోట్ల కేటాయింపు**
**అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్**
**మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం**
**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు**



న్యూఢిల్లీ,మార్చి 19 ఆంధ్ర ప్రగతి:
పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.
దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# వైకాపాకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

**రాజీనామా పత్రం స్పీకర్‌కు అందచేత - పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన**

అమరావతిమార్చి 19 ఆంధ్ర ప్రగతి:
వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం గూటికి వెళ్లనున్నట్లు- తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు- తెలిపారు. చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు. గుంటూరు పశ్చిమ



నియోజకవర్గంలో ఘోరంగా ఓడిపోయిన రజనీని మరల చిలకలూరిపేట ఇన్‌చార్జిగా ఎలా నియమిస్తారని రాజశేఖర్ ప్రశ్నించారు. చివరకు వైసీపీకి గుడ్‌బై చెప్పేయాలని నిర్ణయించుకున్న ఆయన.. రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్‌కు అందజేశారు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే లాబీలో ఆయనతో మాట్లాడేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. రాజీనామా చేయాలని నిర్ణయం తీసేసుకున్నట్లు- వారికి తేల్చి చెప్పేశారు రాజశేఖర్. ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. అయితే మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు- తెలుస్తోంది. శాసనమండలి లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుతానికి ఎమ్మెల్సీగా రాజీనామా చేసినట్లు తెలిపారు. వెంటనే ఆమోదించాలని కూడా ఛైర్మన్‌ను కోరానన్నారు. ఇప్పుడు చిలకలూరిపేట వెళ్లి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు- చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఆ తర్వాత రాజీనామాకు గల కారణాలపై అన్ని విషయాలు వెల్లడిస్తానని మర్రి రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు.. ఛైర్మన్‌ను కలిసి రాజీనామాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేయగా.. ఇంతవరకు వారి రాజీనామాను ఛైర్మన్ ఆమోదించలేదు. దీనిపై స్పందించిన ఛైర్మన్ త్వరలోనే పరిశీలిస్తామని చెప్పారు. తమ రాజీనామాలను ఆమోదించాల్సిందేనని ఎమ్మెల్సీలు పట్టుబట్టారు.

# నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థ పతనం

(మొదటి పేజీ తరువాయి)

. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనడం సరికాదని, మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదని బొత్స పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు. విద్య ప్రమాణాలు పెంచేందుకు కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నాం. ఐదవ తరగతి పిల్లలు రెండవ తరగతి తెలుగు చదవటానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులపై పూర్తిగా దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తున్నాం. తరగతి గదుల్లో -టె-క్నాలజీని జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్లాసుల నిర్వహణకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది నుంచి తల్లిదండ్రులకు విద్యార్థుల రిపోర్ట్ కార్డులు పంపిస్తాం. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై మండలి విపక్ష నేత బొత్స మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనటం సరికాదు. మంత్రికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదు. సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదు.



సౌకర్యాలపై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టండి. 2014-19 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయి, 2019-24 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దాం. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటు-ంది. తెలుగు మీడియంతో పాటు- ఇంగ్లీష్ మీడియం కూడా ప్రోత్సహించాలన్నదే మా విధానం. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం.. ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను అందించడం.. సెంట్రల్ సిలబస్ సిబిఎస్ఈని ప్రవేశపెట్టాం. మొన్న 80??? మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ ను అందుబాటు-లోకి తెచ్చాం. రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరాం. ఈరోజు ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం. నేను తప్పు మాట్లాడితే రికార్డుల నుంచి నా మాటలను తొలగించండి. మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?, ఎందుకు మేము క్షమాపణ చెప్పాలని ప్రశ్నించారు. కొత్త విద్యావిధానాన్ని కాషాయీకరణ చేశారంటూ వైకాపా ఎమ్మెల్సీ రవీంద్రబాబు ఆరోపించారు. సిలబస్‌ను భాజపా కాషాయీకరణ చేసిందన్నారు. హిందూ మతం, హిందూ దేవుళ్లు అంటూ పలు అంశాలు పెట్టారన్నారు. రవీంద్రబాబు ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరాధార ఆరోపణలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాషాయీకరణ ప్రకారం సిలబస్ మార్పు చేశారనడం సరికాదని పేర్కొన్నారు. అనవసర ఆరోపణలతో సభను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. విద్యలోకి రాజకీయాలు, మతాన్ని తీసుకొచ్చి వివాదాస్పదం చేయవద్దు. రాష్ట్రంలో 7-8 వేల స్కూళ్లలో 'వన్ క్లాస్ వన్ టీ-చర్' విధానం తెస్తాం. హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదు. మాతృభాషను ప్రోత్సహించండి.. కాపాడాలని కేంద్రం తెలిపిందని లోకేశ్ చెప్పారు. వైకాపా సభ్యుడి మాటలు తప్పుగా ఉంటే వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని బొత్స సత్యనారాయణ కోరారు. దీన్ని మంత్రి లోకేశ్ స్వాగతించారు. గత ప్రభుత్వంలో ఐబీ రిపోర్టు కోసం రూ.5 కోట్లు- ఖర్చు పెట్టారు.. ఎక్కడ అమలు చేశారో చెప్పాలి. అప్పట్లో టోఫెల్‌కు రూ.60 కోట్లు- ఖర్చు పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యా శాఖలో సంస్కరణలు చేపట్టాం. మోడల్ స్కూళ్లు ఏర్పాటు- చేసి విద్యాప్రమాణాలు పెంచుతున్నాం. పాఠశాలల్లో రేటింగ్స్ విధానం అమలు చేస్తాం. 'మన బడి- మన భవిష్యత్తు' కింద మౌలిక వసతులు కల్పిస్తాం' అని లోకేశ్ వివరించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 20 మార్చి 2025

## పరిశ్రమల్లో ప్రమాదాలు తలెత్తకుండా

# భద్రతా ప్రమాణాలు పాటించండి

**-మాక్ డ్రిల్ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులందరూ పాల్గొనండి. -జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 19:**
లిపరిశ్రమల్లో ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశ్రమల యాజమాన్యాలను సూచించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ అధికారి జి.బాలరాజు, ఎస్డిఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుధాకర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని పరిశ్రమల యాజమాన్యాలను సూచించారు. అదే విధంగా పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించే సమయంలో సంబంధిత అధికారులను అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు. పరిశ్రమల్లో ఏవైనా చిన్న లోపాల వల్ల ఆన్ సైట్ లో ఏర్పడిన ప్రమాదాన్ని అక్కడే నివారించి ఆఫ్ సైట్ లోకి ప్రమాదం వ్యాపించకుండా తప్పనిసరి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కూడా ఏవైనా అనుకొని ప్రమాదాలు జరిగినప్పుడు వాటి నుండి ఏ విధంగా బయట పడే అంశాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అగ్నిమాపక శాఖ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎలాంటి పరిశ్రమలు ఉన్నాయి, ఏ విధమైన రసాయనాలు తయారు చేస్తారనే అంశాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని జెసి సూచించారు. పరిశ్రమల్లో కాలం చెల్లిన అగ్నిమాపక పరికరాలను వినియోగించకుండా ఎప్పటికపుడు వాటిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. అకస్మాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు ఆటో అలారం, వర్క్ పర్మిట్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు బాధితులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేమని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే ఏకైక మార్గమని జాయింట్ కలెక్టర్ సూచించారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రమాదల నివారణకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలని మార్చి 4వ తేదీన నేషనల్ సేఫ్టీ డే లో భాగంగా మార్చి 10వ తేది వరకు నేషనల్ సెక్యూరిటీ వీక్ వారోత్సవాలు నిర్వహించి జిల్లాలో ఉన్న పరిశ్రమల చుట్టూ ఉన్న పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు భద్రతా ప్రమాణాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ప్రమాద నివారణలో భాగంగా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జాయింట్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం భోపాల్ గ్యాస్ ప్రమాదం ఏ విధంగా జరిగింది, పరిశ్రమల యాజమాన్యాలు పాటించని నియమ నిబంధనలు ఏంటి ? అధికారులు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యల ఉన్న వీడియో ప్రదర్శించారు. జిల్లాలో ఉన్న భారీ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పాటిస్తున్న భద్రతా ప్రమాణాలను పరిశ్రమల యాజమాన్యాలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## నంద్యాలలో కిడ్స్ వరల్డ్ షోరూం ప్రారంభం..!

**-9 రూపాయలకే టీ షర్ట్. -నంద్యాలలో కిడ్స్ వరల్డ్ బంపర్ ఆఫర్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 19:**
నంద్యాల పట్టణంలో కిడ్స్ వరల్డ్ 27వ బ్రాంచ్ ప్రారంభమైంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 జిల్లాల గాను కిడ్స్ వరల్డ్ షాపింగ్ మాల్ ఉండటం అందరికి తెలిసిందే బుధవారం నంద్యాల పట్టణంలోని సంజీవ్ నగర్ గేట్ వద్ద 27వ బ్రాంచ్ ను నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మహమ్మద్ సమీర్ మాట్లాడుతూ కొత్తగా, సరికొత్తగా మొట్టమొదటిసారిగా అతిపెద్ద చిన్న పిల్లల ఫ్యాషన్ ప్రపంచం కిడ్స్ వరల్డ్ మన నంద్యాలలో 27వ బ్రాంచ్ ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా అతి తక్కువ ధరలకే కిడ్స్ అమ్మకం జరుగుతుందని తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా టీ షర్ట్ 9 రూపాయలకే బంపర్ ఆఫర్ ఉంటుందని, వారితోపాటు కట్ భూమర్ రూ 5, వాస్కిన్ అండ్ సాక్స్ రూ 15, స్లీవ్ లెస్ టీ షర్ట్ 25 రూపాయలు, సమ్మర్ టీ షర్ట్ 35 రూపాయలు, సింగపూర్ గర్ల్స్ షర్ట్స్, బాంబే ఫ్యాన్సీ ఫ్రాక్స్, ఫ్యాన్సీ షర్ట్, కాటన్ ఫ్రాక్, మేరీ ఫ్రాక్, మొదలకు అన్ని రకాల కిడ్స్ చిన్నపిల్లలకు సంబంధించిన ఐటమ్స్ ఉంటుందని పేర్కొన్నారు రాష్ట్రంలోని ఎక్కడలేని విధంగా అతి తక్కువ ధరలకే కొనుగోలుదారులకు అందుబాటులో ఉండేలా అమ్మకాలు చేపట్టడం కిడ్స్ వరల్డ్ కే సాధ్యమని నిర్వాహకులు మహమ్మద్ సమీర్ తెలిపారు. ఈ బంపర్ ఆఫర్ అవకాశాన్ని రంజాన్ పండుగలోపే సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఆయన తెలిపారు.

## కంటిచూపును కోల్పోయిన మాబాషా కుటుంబానికి

# న్యాయం జరిగేలా చేసిన ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 19:**నంద్యాల పట్టణంలో మార్చ్ 9వ తేదీన ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు విజయం సాధించడంతో క్రికెట్ సంబరాల్లో చోటుచేసుకున్న దుర్ఘటనలో తోపుడు పండ్ల వ్యాపారి మాబాషా కంటిచూపును కోల్పోయారు. వ్యాపారం ముగించుకొని ఇంటికి వెళ్లే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్ పడటంతో స్కూటీ పై ఆగడంతో అక్కడే బాణసంచా కాల్చడంతో గాయపడిన మాబాషాను స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి, ఇన్ఫెక్షన్ వ్యాప్తి నివారించేందుకు తక్షణమే ఆపరేషన్ చేసి కంటిని తొలగించాల్సి వచ్చింది.ఈ విషాదకర సంఘటన తెలుసుకున్న వెంటనే రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి ఫరూక్ కుమారుడు ఎన్ ఎండి ఫిరోజ్ ఆసుపత్రికి చేరుకుని, నేరుగా వైద్యులతో మాట్లాడి మాబాషా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఎన్ ఎండి ఫిరోజ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ఇరుపక్షాలతో మాట్లాడి రాజీ కుదిర్చి, మాబాషా కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారు. అదనంగా, ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ సంఘటన ఎంతో బాధాకరమని, కోల్పోయిన కంటిచూపును తిరిగి తీసుకురాలేమని కనీసం వారి కుటుంబానికి తోడుగా ఉండేలా ఆర్థిక సహాయం అందేలా కృషి చేయడం జరిగిందన్నారు అదేవిధంగా కంటి వైద్యుల సూచనలు మేరకు సాధ్యమైతే మబాషా కు కంటిని అమర్చేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థికంగా, మానసికంగా ధైర్యంగా ఉండాలని తోడుగా నిలిచిన ఎన్ ఎండి ఫిరోజ్ కు మాబాషా కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# టంగటూారు శ్రీమూాల పెద్దమ్మ కు బైరెడ్డి పూజలు.

**-కళంకారి ఆర్ట్స్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె. శివ ప్రసాద్ రెడ్డిని ఘనంగా సత్కరించిన బైరెడ్డి.**





ఆంధ్ర ప్రగతి టంగుటూరు మార్చి 19:
బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ మూలపెద్దమ్మ దేవరకు వచ్చి అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. బుధవారం టంగుటూరు గ్రామంలో గ్రామ పెద్దలు కాశిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి, చల్లా వెంకటసుబ్బారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి టంగుటూరు గ్రామం వచ్చి శ్రీ మూల పెద్దమ్మను దర్శించుకున్నారు.అనంతరం కళాంకారి ఆర్ట్స్ కళాకారుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాసిరెడ్డి శివ ప్రసాద్ రెడ్డి ఉచిత శిక్షణ కేంద్రాన్ని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సందర్శించి, వివిధ కళాకృతులను పరిశీలించి, అనంతరం ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ విజిటబుల్ రంగులతో స్వచ్ఛమైన కాటన్ క్లాత్ పై చేతితో భారత, భాగవత, రామాయణం కథలు, ప్రకృతి రమణీయ దృశ్యాలు, జంతువులు, పక్షుల అందమైన చిత్రాలు గీయడం శివ ప్రసాద్ రెడ్డి కి వెన్నతో పెట్టిన విద్య అని, రాష్ట్రపతి అవార్డులు మూడు,, ఇలా 12 జాతీయ అవార్డులు ఆయన సొంతం అని బైరెడ్డి కలంకారి ఆర్ట్స్ కళాకారుడు శివ ప్రసాద్ రెడ్డి ని కొనియాడారు. టంగుటూరు లోనే గ్రామీణ విద్యార్థులు 30 మంది కి కళంకారి ఆర్ట్స్ పై ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయం అని బైరెడ్డి అన్నారు. హైదరాబాద్ కేంద్రం గా కలంకారి ఆర్ట్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు కు శివ ప్రసాద్ రెడ్డి కి పూర్తి సహకారం తాను ఇస్తానని, మీలాంటి వారిని ప్రోత్సహించిన కలంకారి ఆర్ట్స్ ను భవిష్యత్ తరాలకు అందిద్దామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## హంద్రీనీవాపై వైకాపా సభ్యుల ఆందోళన



అమరావతి,**మార్చి 19 ఆంధ్ర ప్రగతి:**హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు, ప్రవాహం పెంచడంపై శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు చేయడాన్ని ఆపాలని వైసీపీ సభ్యుడు శివరామిరెడ్డి కోరారు. లైనింగ్ చేస్తే భూగర్భజలాలు పెరగవని, ప్రవాహం పెంచే అవకాశం ఉందన్న సభ్యుడు తెలిపారు. హంద్రీనీవా ప్రవాహాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలని శివరామిరెడ్డి కోరారు. అయితే హంద్రీనీవాపై వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్పి సభను తప్పుదో పట్టిస్తున్నారన్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఫైర్ అయ్యారు. హంద్రీనీవా ఎన్టీఆర్ కృషి ఫలితమని, ఒక రోజైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అన్నారు. కావాలనే సభలో లేనిపోని సమస్యలు తీసుకుని వచ్చి వాకౌట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇక... వైసీపీ సభ్యుల ఆరోపణలకు జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు ధీటుగా సమాధానం చెప్పారు. హంద్రీనీవా ద్వారా 2025 జూన్ కల్లా రెట్టింపు జలాలు ప్రవహించేలా సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. హంద్రీనీవా ప్రవాహాన్ని 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు పెంచాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని తెలిపారు. ఏ ప్రాజెక్టుకూ కేటాయించని రీతిలో బడ్జెట్‌లో రూ.3240 కోట్లు- హంద్రీనీవాకు కూటమి ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. ప్రవాహం పెంచి కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని పలు ప్రాంతాలకు నీటిని అదనంగా తరలిస్తామన్నారు. హంద్రీనీవా కాలువ 216 నుంచి 400 కిలోమీటర్ల వరకు 195 చెరువులు అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటి ప్రవాహాన్ని తెచ్చిన తర్వాత రాయలసీమకు మరిన్ని నీళ్లు అందిస్తామన్నారు. భవిష్యత్తులో హంద్రీనీవా ద్వారా నీటి ప్రవాహాన్నిదశలవారీగా గణనీయంగా పెంచాలని సీఎం నిర్ణయించారని చెప్పారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ వద్దని చెబుతోన్న వైసీపీ సభ్యులు... గతంలో జగన్ ఆదేశాలిచ్చినపుడు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో ఒక్క క్యూసెక్కు ప్రవాహాన్నీ ఎందుకు పెంచలేదని మంత్రి నిలదీశారు. గత ఐదేళ్లలో హంద్రీనీవా పనులను రూపాయి కూడా ఎందుకు ఖర్చు చేయాలని అడిగారు. ప్రవాహం పెంచేందుకు చంద్రబాబు మల్యాల వద్ద మోటార్లు పెడితే జగన్ హయాంలో ఎందుకు వినియోగించుకోలేదంటూ ఫైర్ అయ్యారు. ఓ వైసీపీ నేత కుప్పం నుంచి చిత్తూరుకు పైపుల ద్వారా నీరు తీసుకువెళ్తుంటే ఎందుకు అభ్యంతరం చెప్పలేదని అడిగారు. హంద్రీనీవా కెనాల్‌ను లైనింగ్ చేస్తే .. రాయలసీమ సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉంటు-ందని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# కేసికి అదనపు సాగునీటి విడుదల చెయ్యండి.

**- మంత్రి నిమ్మల దృష్టికి తీసుకువెళ్లి మంత్రి ఎన్ ఎన్ ఎండి ఫరూక్, ఫిరోజ్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 19:** నంద్యాల జిల్లాలో కేసి పరివాహక ప్రాంతాల్లో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువకు అదనపు సాగునీటిని విడుదల చెయ్యాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును, మంత్రి ఫరూక్ కోరినట్టు టిడిపి నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ చెప్పారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసి కాలువ కింద నంద్యాల పార్లమెంట్ పరిధిలో సుమారు 25 వేల ఎకరాల్లో వరి, మినుము, మిరప తదితర పంటలు సాగు చేస్తున్నారని ఫిరోజ్ చెప్పారు. మరి కొద్దిరోజుల్లో పంటలు చేతికి వచ్చే అవకాశం ఉందన్న విషయాన్ని మంత్రి ఫరూక్ నిమ్మల రామానాయుడు కు వివరించారు. ఇప్పటికీ రైతులు తమ పంటను కాడుకోవడానికి డీజిల్ మోటార్లు ఏర్పాటు చేసుకొని, పైపు లైన్ల ద్వారా సాగునీరు సరఫరా చేసుకుంటున్నారని, దీంతో రైతులకు అదనంగా పది నుంచి పదిహేను వేల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుందని, ఇది రైతులకు భారంగా ఉందని.. ఇదే విషయాన్నీ మంత్రి ఫరూక్ , ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కేసీకి అదనపు సాగునీటిని విడుదల కు చర్యలు తీసుకుంటున్నట్టు ఫిరోజ్ చెప్పారు.

## హుసేనాపురం జామియా మసీదులో బైరెడ్డి ఇఫ్తార్ విందు.



**ఆంధ్ర ప్రగతి వరకల్లు మార్చి 19:**
ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలోని జామియా మసీదులో బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు నెల రోజులు ఉప వాస దీక్షలు గొప్ప, ఎంతో పుణ్య కార్యం అన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం నాయకులు, జామియా మసీదు కమిటీ సభ్యులకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఈద్ ముబారక్ తో శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ ఖాన్, హుసేన్ మియ్యా, ట్రాక్టర్ మహమ్మద్, పి. ఉసెన్ సాహెబ్, గౌండ అలీషా, అక్బర్ సాహెబ్, హుసేనాపురం టీడీపీ నాయకులు జి. కృష్ణారెడ్డి తదితరులు బైరెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## శ్రీ చౌడేశ్వరీదేవికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి ప్రత్యేక పూజలు.



**ఆంధ్ర ప్రగతి నందవరం మార్చి 19:** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం నందవరం చేరుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి శ్రీ చౌడేశ్వరీదేవి దేవాలయం ఈ ఓ గాండ్ల కామేశ్వరీ,, ఆలయ చైర్మన్ పాణ్యం వెంకట కుమార్ రెడ్డి లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి కుంకుమార్చన, అర్చన తదితర విశేష పూజలు చేసిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదం అందించి శాల్వతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయ ఇంచార్జి నరహరి విశ్వనాధ్ రెడ్డి, టీడీపీ నాయకులు ఉప్పరి అజయ్, గణపం పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు.

**-ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటున్న ట్రాఫిక్ పోలీసులు.**

**-ఆటోలకు ఎల్ఈడి టివి లు అమర్చి దృశ్య మాధ్యమాల ద్వారా విశృతంగా అవగాహన కార్యక్రమాలు.-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. మల్లికార్జున గుప్తా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మార్చి 19:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసులు అన్నీ పోలీసు స్టేషన్ ల పరిదిలో స్కూల్,కాలేజీలు,ముఖ్యమైన కూడళ్ళలో పోలీసు అదికారులు వారి సిబ్బంది సహాయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడమే కాకుండా జిల్లా పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల ఆద్వర్యంలో ప్రజలు రోడ్డు ప్రమాదాల గురించి,ట్రాఫిక్ నిభందనలు,రోడ్డు భద్రత నియమాలు సులువుగా అర్థం చేసుకునేలా ఆటోలకు ఎల్ఈడి టివి లు అమర్చి దృశ్య మాద్యమాల ద్వారా విశృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా రోడ్డు భద్రత నిభందనలు పాటించక మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు,అంగవైకల్యాలు సంభవిస్తున్నాయని కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా ప్రయాణం చేయాలని తెలియజేశారు.

## ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు, చలువ పందిర్లు ఏర్పాటు చేయాలి.



**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు మార్చి 19:** వేసవిని దృష్టిలో ఉంచుకుని ఆత్మకూరు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు, చలువ పందిర్లు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎ.రణధీర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు, చలువ పందిర్లు, ఏర్పాటు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ రవికుమార్ కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్నాయన్నారు. ఆత్మకూరు పట్టణ పరిధిలోని ఆయా ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం ఆత్మకూరుకు వస్తుంటారన్నారు. అలాగే ఉగాది పర్వదినం సందర్భంగా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు పాదయాత్రగా శ్రీశైలానికి వెళ్తుంటారన్నారు. వీరిని దృష్టిలో ఉంచుకుని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా ఆత్మకూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి దగ్గర, కొత్త బస్టాండ్ దగ్గర, సంగమేశ్వర సర్కిల్ దగ్గర, నంద్యాల టర్నింగ్ దగ్గర చలివేంద్రాలు, చలువ పందిర్లు, ఏర్పాటు చేసి ప్రజలు, పాదయాత్రగా వెళ్లే భక్తుల దాహార్తి తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు వీరన్న,ఏ సురేంద్ర,షేక్ ఇస్మాయిల్, నాయకులు ఏ కిరణ్, పాల శివుడు, నూర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చదలవాడ ఉమేశ్ చంద్ర సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 19:**
మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ కి చెందిన పేరు గాంచిన పోలీస్ ఉన్నతోద్యోగి చదలవాడ ఉమేశ్ చంద్ర జయంతి వారోత్సవాల సందర్భంగాడోన్ పట్టణ నందు సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కి చెందిన పేరు గాంచిన పోలీస్ ఉన్నతోద్యోగి శ్రీ చదలవాడ ఉమేశ్ చంద్ర జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు.వారిని స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి లు మాట్లాడుతూప్రతి పోలీసు, అధికారులకు ఆదర్శప్రాయుడు దివంగత ఉమేష్చంద్ర అని సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి .పేర్కొన్నారు. అలాగే ప్రజా సమస్యలు తన సమస్యలుగా భావించే మంచి క్రమశిక్షణ కలిగిన అధికారిగా ఉమేశ్ చంద్ర పేరు తెచ్చుకున్నారు. దుర్మార్గుల తూటాలకు బలైన ఉమేష్ చంద్ర తెలుగు ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచియున్నారని సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి కొనియాడారు. అలాగే ప్రతి పోలీస్ గుండె లో ఆయన చెరగని ముద్రగా నిలిచారన్నారు.లిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు

# ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పరిరక్షించుకుందాం.

**-భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల 94 వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి.**

**-పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షాహిద్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 19:**
నంద్యాల పట్టణంలో పిడిఎస్యు జాతీయ కార్యవర్గం పిలుపులో భాగం గా కామ్రేడ్ .భగత్ సింగ్ ,రాజ్గురు సుఖ్దేవ్ ల 94 వ వర్ధంతి సభలు పోస్టర్లు బుధవారం అవిస్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షాహిద్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు యువతకు స్ఫూర్తి ప్రదాతలు అయిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 94 వ వర్ధంతి సభలు, సదస్సులు, కాగడల ప్రదర్శనలు ,కొవ్వొత్తుల ర్యాలీ లూ వినుత్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలిపారు. మార్చి 23న దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్కులు నూనూగిమీసాల వీరులు పుగబాంబులతో బ్రిటిష్ పార్లమెంట్ ని భయపెట్టిన ధీరులు, ఊరికయ్యను ముద్దాడిన వీరులు అయిన భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖదేవుల 94 వ వర్ధంతి మీ పురస్కరించుకొని జిల్లా లో పలు చోట్ల వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిపూని సభలు,నాటికలు, ర్యాలీ లు వంటివి నిర్వహిస్తున్నామని యువత ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. దేశం కోసం చిన్న వయస్సులోనే దేశభక్తిని గుండెనిండా నింపుకొని రవి అస్తమించని సామ్రాజ్యమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి న ధీరులు అన్నారు. వీరి త్యాగాలను నేటి యువత గుర్తించి ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో కడప ఉక్కుని,విశాఖ వుక్కు ఫ్యాక్టరీ ని,ఆంధ్ర ప్రదేశ్ ని కాపాడుకుంటమని అందరికి అందుబాటులో విద్య – ఉపాధి– వైద్యం కోసం పోరాడతామనీ విద్యా ప్రెవేటీకరణ ,కార్పోరేటీకరణ కాశాయికరణకు ,అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమనలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సామాజిక అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వవిశ్వవిద్యాలయాలు ఉండాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో సామాజిక అవసరాలు విద్యా లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వ యూనివర్సిటీలు ఏర్పడ్డాయని అన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలు విద్యను వ్యాపారమయంగా మారుస్తున్నాయని ప్రభుత్వ యూనివర్సిటీలు సామాజిక సేవను అందిస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పరిధిలోని యూనివర్సిటీల అభివృద్ధికి, పరిశోధనకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, విశ్వవిద్యాలయాల్లో సరైన విద్యా బోధన జరగాలంటే టీచర్ల నియామకాలు జరపాలని తెలిపారు.
అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి ఇచ్చే గ్రాంటులను తగ్గించిందని అలాగే ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇచ్చే యుజిసి ఫెలోషిప్ స్కాలర్షిప్ల కోత విధించిందని తెలిపారు. రాష్ట్రాల హక్కుల ను, ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాలరాస్తున్నదని ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన రాష్ట్రాల సమాఖ్యగా భారతదేశం ఉందని వాటి అవసరాలను, అస్తిత్వాన్ని గుర్తించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వ యూనివర్సిటీలను విద్యార్థులే కాపాడుకోవాలని అందుకు బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఉన్నత విద్యారంగాన్ని మరింత వ్యాపారమయంగా మార్చడానికి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రైవేట్ యూనివర్సిటీలకు, డీమ్డ్ యూనివర్సిటీలకు యూజీసీ విచ్చలవిడి అనుమతిలిస్తుందని మరోపక్క పేద వెనుకబడిన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ యూనివర్సిటీల్లో విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకొస్తున్నారని ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిరణ్, బాలాజీ, హరి,వంశీ, వినయ్, జీలని,బాలకృష్ణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో మీసేవ ఆపరేటర్ల పాలాభిషేకం

**-చంద్రబాబు , లోకేష్ ,పవన్ కళ్యాణ్ , ఫరూక్ చిత్రపటాల కు పాలాభిషేకం.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 19:**
మంగళవారం రాష్ట్ర అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ మీసేవ వ్యవస్థ ద్వారా ప్రజలకు సర్వీసులు అందజేసే విధంగా మీసేవ సేవలను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించిన సందర్భంగా, నంద్యాల మీసేవ ఆపరేటర్లు ఆనందం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , మంత్రివర్యులు నారా లోకేశ్ , మంత్రి ఎన్ఎండి ఫరూక్ చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ముందుగా మీసేవ ఆపరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో మీసేవ ఆపరేటర్లకు ఉన్న సర్వీస్ లను తొలగించడం మీసేవ ఆపరేటర్లు నిరుద్యోగులుగా మిగిలిపోవడంతో .. నారా లోకేష్ కు యువగళం పాదయాత్రలో నంద్యాలలో మీసేవ ఆపరేటర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దానికి అప్పుడు నారా లోకేష్ అధికారం చేపట్టిన వెంటనే సమస్యను పరిష్కరిస్తానని అప్పుడు హామీ ఇవ్వడం జరిగిందని ఆ హామీని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే మీసేవ ఆపరేటర్లు సేవలను పునరుద్దిస్తున్నట్లు నారా లోకేష్ తెలియజేయడం జరిగిందన్నారు. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఫిరోజ్ ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు ఎం.రామసుబ్బయ్య , జేవీఎస్ కృష్ణమోహన్ , మీసేవ భాష, చంద్రశేఖర్, మనోహర్, షబ్బీర్, మీసేవ విజయ్, జగన్మోహన్ రెడ్డి , మహమ్మద్ షఫీ, మహబూబ్ బాషా, మునాఫ్, సుధాకర్ , భరత్, 12వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్, గోస్పాడు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండండి

**-ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 19:
పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి పోలీస్ సిబ్బందికి సూచించారు. బుధవారం మహానంది మండలంలోని తిమ్మాపురం, గాజులపల్లె గ్రామాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను అమలు చేసి, విద్యార్థులు మినహా ఇతరులను అనుమతించ కూడదని, బహిరంగంగా ఎవరు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి, విద్యార్థులందరూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని, పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కుందూ నదిలో బాలుడి గల్లంతు..

## గజ ఈతగాళ్లతో గాలింపు.



**ఆంధ్ర ప్రగతి ఉయ్యాలవాడ మార్చి 19:**
ఉయ్యాలవాడ మండలంలోని నర్సిపల్లె గ్రామ సమీప ఉన్న కుందూ నదిలో ఆళ్లగడ్డకు చెందిన అహ్మద్ ఆలీ కుమారుడు అష్రఫ్ ఆలీ అనే బాలుడు గల్లంతయ్యాడు. అశ్రఫ్ అలీ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నర్సిపల్లి గ్రామంలో తరావి నమాజ్ చదివించేందుకు వెళ్లాడు. అయితే అదే గ్రామంలో గల కుందూ నదిలో స్నానం చేసేందుకు అని వెళ్లి ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు నదిలో మునిగిపోయినట్టు గ్రామస్తులు తెలిపారు. బాలుడి ఆచూకీ కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టిన ఎస్ఐ వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. స్థానిక వీఆర్వోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలుడు మృతదేహం లభ్యమయ్యాక పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా బాలుడు అష్రఫ్ అలీ ముస్లిం ధార్మిక పండితులుగా శిక్షణ తీసుకుంటున్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆయన మృతి చెందడంతో ముస్లిం ధార్మిక పండితులతో పాటు పట్టణ ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష కూడా మృతదేహాన్ని పరిశీలించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తల్లితండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఈతకు వెళ్లే క్రమంలో ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తాయని ఇలాంటి ప్రమాదాలు సంభవించినపుడు కుటుంబం ఎంతో వేదనకు గురవుతారని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వం ఆశ్రఫ్ అలీ కుటుంబానికి చేయూతనిచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో గడకారి సోనీ హజరత్, చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు వర్ధనాచారి, ఫ్రూట్స్ మండీల అధినేత షర్ఫుద్దీన్, పెద్ద సంఖ్యలో ఆలిం లు,హాఫిజ్ లు, బీరువాల భాష అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 20 మార్చి 2025


# ఢిల్లీ లో సీఎం చంద్రబాబు తో సమావేశమైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 19:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమావేశం అయ్యేందుకు మంగళవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్లమెంట్ ఆవరణలోని టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో టీడీపీ ఎంపీ లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ లో రాష్ట్ర సమస్యలు లేవనెత్తి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేలా ఎంపీలు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఎంపీలను ఆదేశించారు. ఎంపీలకు కేటాయించిన కేంద్ర ప్రభుత్వ శాఖలపై నిరంతర పర్యవేక్షణ, ఎక్కువ నిధులు త్వరగా రాష్ట్రానికి విడుదల అయ్యేలా పనిచేయాలని ఎంపీ లను ఆదేశిస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి సలహాలు, సూచనలు అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

# సకాలంలో ఇంటి, నీటి పన్నులు చెల్లించండి

**-పంచాయతీ కార్యదర్శి మమ్మద్ ఇర్ఫాన్.**



ఆంధ్ర ప్రగతి మహానంది, మార్చి 19:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రజలందరూ సకాలంలో ఇంటి, నీటి పన్నులు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఇంటి, నీటి పన్ను చెల్లించి, గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇంటి, నీటి పన్నులు చెల్లించేవారు సచివాలయం 1లోని పంచాయితీ కార్యదర్శి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వందశాతం పన్ను వసూలు చేసే విధంగా, కృషి చేస్తున్నామని తెలిపారు.

# బాధిత కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి



ఆంధ్రప్రగతి మహానంది మార్చి 19:
మహానంది దేవస్థానంలో నాగ నంది వసతి గృహాలు కూల్చే సమయంలో మృతి చెందిన ఇద్దరు కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 20 లక్షల రూపాయలు ప్రభుత్వం ఎక్స్లేషియా చెల్లించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి .రమేష్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.రామచంద్రుడు కోరారు. బుధవారం బాధిత కుటుంబాలను పరిమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహానంది దేవస్థానంలో మంగళవారం నాగ నంది సదనం గృహాలు కూల్చి వేస్తున్న సమయంలో, పై కప్పు కూలి మృతిచెందిన రాముడు( 65) కు భార్య మరియు ఇద్దరు ఆడ పిల్లలు, వెంకటేశ్వర్లు (50) ముగ్గురు కుమారులు ఉన్నారని, వీరిద్దరూ చనిపోవడంతో వీరి కుటుంబాలు జీవన పడలేక వీధిన పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ, కాంట్రాక్టర్లు మృతి చెందిన కుటుంబాలకు, ఒక్కొక్క కుటుంబానికి రూ. 20 లక్షల నష్టపరిహారం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి దేవస్థానంలో ఉపాధి కల్పించాలని, వారి పోషణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వి. బాల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల తాలూకా యుపిఎస్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.

**-జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మార్చి 19:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల పట్టణ కేంద్రంలోని తాలూకా యుపిఎస్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ నందు గల లాకప్ గదులు, రికార్డులు పోలీస్ స్టేషన్ నందు గల సీసీ టీవీ కెమెరాలను పరిశీలించారు. స్టేషన్ నందు గల వివిధ రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తొందరగా ముగించి చార్జి షీట్ కోర్టు నందు దాకలు చెయ్యాలని ఆదేశించారు. స్టేషన్ రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను తెలియచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని, వీలైనంత తక్కువ సమయంలో ఎక్కువ సి.సి కెమెరాలను అమర్చుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఎక్కువుగా అవగాహన కల్పించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల తో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. పోలీసులకు అప్పగించిన రౌడీ షీటర్ల వివరాలు అడిగి తెలుసుకుని వారి జీవన స్థితిగతులపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.
పాత నేరస్థులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి విధులు అడిగి తెలుసుకుని వృత్తి నైపుణ్యం పెంపొందిం చుకునేందుకు, మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఎవరైనా విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద. జావళి పాల్గొన్నారు.

# సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 19:**
నంద్యాల క్రాంతినగర్ యందలి శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానాల్లో నిలిచారు. 9వ తరగతి విద్యార్థి డి. పవన్ కుమార్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్, అలాగే 6వ తరగతి విద్యార్థి ఎన్. కార్తిక్ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించారు. విద్యార్థుల ఈ విశేష విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల చైర్మన్ సుధాకర్ విద్యార్థులను అభినందిస్తూ, మెమెంటోలు, మెడల్స్, అలాగే ప్రతి విద్యార్థికి రూ. 2000 నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఈ విజయానికి ఐఐటి ఫ్యాకల్టీ అందించిన మార్గదర్శకత ముఖ్య భూమిక పోషించిందని, టీచర్ల కృషికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ఘనత విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని అందించనుందని, భవిష్యత్తులో ఇలాంటి విజయం మరింత మంది విద్యార్థులు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

# గేట్ ఫలితాలలో సత్తా చాటిన తెలుగు విద్యార్థి

అమరావతి,**మార్చి 19 ఆంధ్ర ప్రగతి:**
దేశంలోని ఐఐటీలు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్(గేట్) ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో తెలుగు విద్యార్థి సత్తా చాటారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెస్ట్ పేపర్‌లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆమంచర్లకు చెందిన డాక్టర్ సాదినేని నిఖిల్ చౌదరి ఆలిండియా ప్రథమ ర్యాంకుతో మెరిశారు. 100 మార్కులకు గాను 96.33 మార్కులు సాధించారు. ప్రస్తుతం నోయిడాలోని ఎక్స్‌పర్ట్‌డాక్స్ అనే సంస్థలో ఇన్ఫర్మేటిక్స్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఫిబ్రవరి 1,2,15,16 తేదీలలో ఈ పరీక్షలు జరుగగా ఇటీవల ప్రాథమిక కీ విడుదల చేసిన ఐఐటీ రూర్కీ అధికారులు బుధవారం ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 30 సబ్జెక్టులుక గేట్ నిర్వహించిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా మొత్తం 8.37 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, సుమారు 80 శాతం మంది పరీక్షకు హాజరైనట్లు అంచనా. స్కోర్ కార్డులను మార్చి 28 నుంచి మే 31 వరకు డౌన్‌లోడ్‌కు అందుబాటులో ఉంచనున్నారు.

# సాయం చేయడం అదృష్టం !




అమరావతి,**మార్చి 19 ఆంధ్ర ప్రగతి:** ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు. హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు- హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!

# ఊరిస్తున్న ఐదు ఎమ్మెల్సీ ఖాళీలు




అమరావతి,**మార్చి 19 ఆంధ్ర ప్రగతి:**
వైసీపీ నుంచి మరో వికెట్ అవుట్ అయింది. వైఎస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా మెలిగిన గుంటూరు జిల్లాకు చెందిన మర్రి రాజశేఖర్ తన ఎమ్మెల్సీ పదవికి వైసీపీకి రాజీనామా చేసి షాక్ తినిపించారు. దీంతో శాసన మండలిలో వైసీపీ నుంచి రాజీనామాలు అయిదుకు చేరుకున్నాయి. ఏపీలో వైసీపీ ఓటమి పాలు అయి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఇది అయిదవ రాజీనామా గా చూడాలి. మొదట పోతుల సునీత రాజీనామా చేశారు. ఆ తరువాత కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకట రమణ వరసగా రాజీనామాలు చేశారు. ఇపుడు మర్రి రాజశేఖర్ వంతు వచ్చింది. ఆయన రాజీనామాతో పాంచ్ పటాకా పేలింది. ఇదిలా ఉంటే మొదట రాజీనామా చేసిన వారి రాజీనామాలే ఆమోదం కాలేదు. చైర్మన్ పరిశీలన కోసం అక్కడే ఉన్నాయి. దాంతో చాలా కాలం క్రితమే ఖాళీ అయి ఈ సీట్లకు ఎన్నికలు జరగాల్సి ఉన్నా చైర్మన్ నిర్ణయం కోసం ఆగిపోయాయి. చైర్మన్ విచక్షణతను ఎవరూ ప్రశ్నించజాలరు. అందువల్ల ఆయన తన వద్దకు వచ్చిన రాజీనామాలను ఆమోదించలేదు దానికి ఒక నిర్దిష్ట కాల పరిమితి అయితే లేదు. దాంతోనే వైసీపీ ఊపిరి పీల్చుకుంటోంది. నిజానికి కూటమి అధికారంలోకి వచ్చిన నాటికి శాసన మండలిలో వైసీపీ బలం మొత్తం 58 మంది సభ్యులు ఉండే కౌన్సిల్ లో 38గా ఉండేది. ఇపుడు చూస్తే అది కాస్తా 33కి పడిపోయింది. అయినా సరే ఈ రోజుకీ వైసీపీదే మెజారిటీగా ఉంది. మరో వైపు కూటమి బలం 15 పై దాటింది. వైసీపీ నుంచి రాజీనామా చేసిన ఎమ్మెల్సీల పదవులు ఖాళీ అయితే అవన్నీ గుత్తమొత్తంగా కూటమి ఖాతాలోకి వెళ్తాయని అంటున్నారు. దాంతో కూటమి వైపు నుంచి ఉన్న ఆశావహులకు ఈ పదవులు ఊరిస్తున్నాయని అంటున్నారు. వైసీపీలో ఉండమని చెబుతూ ఎమ్మెల్సీ పదవులను వదులుకుంటున్నారు. ఆ మీదట వారు కౌన్సిల్ కి కూడా వెళ్లడం లేదు. అయితే వారి రాజీనామాలు ఆమోదం పొందనంతవరకూ వారంతా వైసీపీ వారి కిందకే లెక్క. ఈ టెక్నికల్ రీజన్స్ ఉన్నాయి. చైర్మన్ వారి రాజీనామాలు ఎపుడు ఆమోదిస్తారు అన్నది ఆయన విచక్షణ మీద ఆధారపడి ఉంటుంది. అయితే ఈ ఖాళీలు ఏర్పడితే ఆ పదవులను చేపట్టాలని కూటమిలోని చాలా మంది చూస్తున్నారు మరో వైపు వైసీపీ నుంచి రాజీనామా చేసి బయటకు వచ్చి వారు తిరిగి కూటమి పార్టీల్లో చేరి తమ ఎమ్మెల్సీ పదవులు ఆ పార్టీ ఖాతాల నుంచి అందుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారు ఏది జరగాలన్నా కూడా రాజీనామాలు ఆమోదం పొందడం అన్నది తప్పనిసరి. అది ఎపుడు జరుగుతుంది అంటే ఎవరూ చెప్పలేరు. ఇంకో వైపు ఊస్తే ఈ రాజీనామాలు ఆమోదం పొందడమే తరువాయి మరింత మంది రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. ఏది ఏమైనా వైసీపీ వైపు నుంచి కూటమి వైపుగా పరుగులు పెడుతున్న వారి విషయంలో కలవరపడుతున్నా వైసీపీ ఏమీ చేయలేకపోతోంది అని అంటున్నారు.

# సునీతా విలియమ్స్‌కు ఏపి అసెంబ్లీ అభినందనలు



అమరావతి,**మార్చి 19 ఆంధ్ర ప్రగతి:** 9 నెలల పాటు- అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుని భూమ్మీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అభినందనలు తెలిపింది. వీరిద్దరూ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావడం శుభపరిణామమని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. వ్యోమగాముల జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ఆమె పరిశోధనలు ప్రశంసనీయమన్నారు. భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ బృందం సురక్షితంగా భూమ్మీదకు చేరుకోవడంపై ప్రపంచవ్యాప్తంగా సంతోషం వెల్లివిరుస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధప్రదేశ్ శాసనసభ కూడా సునీత విలియమ్స్ బృందానికి అభినందనలు తెలిపింది. సునీత విలియమ్స్ ఈరోజు భూమి పైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. సునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్ర. వివిధ కారణాల రీత్య ఈసారి ఆమె ఏకంగా 286 రోజులు అంతరిక్షంలో ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో, ఆమె మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారు. ఇది యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని ఏపీ శాసన సభ స్పీకర్ వ్యాఖ్యానించారు. శాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల, క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు వెనకాడని ఆమె ధైర్య సాహసాలు ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. మానవాళి నిరంతర ప్రగతికి ఇలాంటి ప్రయాణాలు కీలకమని అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# భూమి మిమ్మల్ని మిస్ అయ్యింది

**న్యూఢిల్లీ:** తొమ్మిది నెలలు అంతరిక్షంలో గడిపిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్ బుచ్ విల్మోర్ బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగి వచ్చారు. అంతరిక్ష నౌకలో లోపం కారణంగా, వారు తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలోనే ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు అక్కడి నుంచి తిరిగివచ్చిన వీరికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లకు స్వాగతం పలుకుతూ 'భూమి ఇన్నాళ్లూ మిమ్మల్ని మిస్ అయ్యింది' అని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ తాను సునీతా విలియమ్స్‌తో పాటు ఉన్న ఫొటోను షేర్ చేస్తూ ఇలా రాశారు 'స్వాగతం, #Crew9! భూమి మిమ్మల్ని మిస్ అయింది. ఇది సహనం, ధైర్యం, అపరిమిత మానవ స్ఫూర్తికి పరీక్ష. సునీతా విలియమ్స్, #Crew9 వ్యోమగాములు పట్టుదల అంటే ఏమిటో మనకు మరోసారి చూపించారు. వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది. అంతరిక్ష పరిశోధన అంటే మానవ సామర్థ్య సరిహద్దులను అధిగమించడం. కలలు కనే ధైర్యం.. ఆ కలలను నిజం చేసే ధైర్యం కలిగి ఉండటం. సునీతా విలియమ్స్ ఒక ట్రైల్‌బ్లేజర్(ఆవిష్కర్త).. తన కెరీర్ మొత్తంలో ఈ స్ఫూర్తిని ప్రదర్శించిన ఐకాన్. ఆమె సురక్షితంగా తిరిగి రావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారందరినీ చూసి చాలా గర్వపడుతున్నాను. ఖచ్చితత్వం, అభిరుచిని కలగలిస్తే.. సాంకేతికత పట్టుదలను కలబోస్తే ఏమి జరుగుతుందో ఆమె నిరూపించారు' అని ?ప్రధాని మోదీ పేర్కొన్నారు.

సునీతా విలియమ్స్ భారత సంతతికి చెందిన వ్యోమగామి.



ఆమెకు ఇది మూడవ అంతరిక్ష ప్రయాణం. సునీత ఇప్పటివరకు మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. సునీత 1965, సెప్టెంబర్ 19న ఒహియోలోని యూక్లిడ్‌లో జన్మించారు. అతని తండ్రి దీపక్ పాండ్య గుజరాత్‌లోని మెహ్సానా జిల్లాలోని ఝులసన్‌కు చెందినవారు. అత్యధికంగా అంతరిక్షంలో నడిచిన మహిళగా విలియమ్స్ రికార్డు సృష్టించారు. సునీతా విలియమ్స్ 2007,2013లలో భారతదేశాన్ని సందర్శించారు. 2008లో సునీతకు పద్మభూషణ్ అవార్డు లభించింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ సునీతా విలియమ్స్ కు ఒక లేఖ రాస్తూ, ఆమెను భారత పుత్రిక అని అభివర్ణించారు. ప్రధాని మోదీ సునీతను ఈ లేఖలో భారత్‌కు రావాలంటూ ఆహ్వానించారు.

# ఎవరికి నచ్చినా నచ్చకపోయినా టారిఫ్‌ల విధింపు వాస్తవమే

విదేశాలపై టారిఫ్‌లు, ఆంక్షల విధింపునకు సంబంధించి కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా ఆ నిర్ణయాలు నిజమేనని చెప్పారు. శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న రైసీనా డైలాగ్ -2025లో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ దేశాలపై సుంకాలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వాణిజ్య పరిమితులు, టారిఫ్‌లు, ఆంక్షలు వంటి వాటికి భారత విదేశాంగ విధానంలో చోటుందా..? అని కేంద్ర మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి బదులిస్తూ.. 'మీరు నమ్మినా నమ్మకపోయినా.. సుంకాలు, ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలుచేస్తున్నాయి. నిజానికి గత దశాబ్దాన్ని గమనించినట్లయితే.. గొప్ప ఆయుధీకరణను చూశాం. ఆర్థిక ప్రవాహం, ఇంధన సరఫరా, సాంకేతికత బదిలీ పెరగడం చూశాం. ఇదే ప్రపంచంలో జరుగుతున్న వాస్తవం. ఓ దేశం సమగ్ర జాతీయశక్తిగా ఎదిగే పోరాటానికి వ్యాపార, వాణిజ్య సంబంధాలు ముఖ్యమైన సహకారాన్ని అందిస్తాయి. అందుకే వాణిజ్య, వ్యాపార సంబంధాల కోసం దేశాలు పోటీపడుతున్నాయి.' అన్నారు.

ఈ సందర్భంగా అంతర్జాతీయ సంబంధాలను జైశంకర్ ప్రస్తావించారు. దశాబ్దం క్రితంతో పోలిస్తే నేడు అంతర్జాతీయ



సంబంధాల్లో నియంతృత్వ ధోరణి తగ్గిందనే భావిస్తున్నానని అన్నారు. నేడు చాలా వరకు విభజన రేఖలు చెరిగిపోయాయని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు. భారత్‌పై అమెరికా సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చిన నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత్ అత్యధిక స్థాయిలో సుంకాలు విధిస్తోందని ట్రంప్ పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఆయన యూఎస్ కాంగ్రెస్‌లో మాట్లాడుతూ.. ఏప్రిల్ 2 నుంచి భారత్ సహా పలు దేశాలపై పరస్పర సుంకాలు అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. దీనిపై వెనక్కి తగ్గే అవకాశమే లేదని చెప్పారు.

# ఒసామాబిన్ లాడెన్ ప్రస్తావన చేసిన ఏక్‌నాథ్ షిండే

**ముంబై:** మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ సమాధి తొలిగించాల్సిందేనంటూ జరుగుతున్న వివాదం ముదురుతోంది. ఈ అంశంపై మహారాష్ట్ర శాసనండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య బుధవారంనాడు గందరగోళం చెలరేగింది. దీనిపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథా షిండే మండలిలో మాట్లాడారు. ఔరంగబేజ్‌ను కొందరు కొనియాడుతుండటంపై విసుర్లు విసిరారు. ఔరంగజేబును ఒసామాబిన్ లాడెన్‌తో పోల్చారు. తమ గడ్డపై ఒసామాబిన్ లాడెన్‌ను పూడ్చిపెట్టేందుకు అమెరికా నిరాకరించిందని, అతని మృతదేహాన్ని సముద్రంలో గుర్తుతెలియని ప్రాంతంలో డిస్పోజ్ చేసిందని చెప్పారు. తద్వారా లాడెన్‌ను ఎవరూ కీర్తించకుండా అడ్డుకట్ట వేసిందని అన్నారు. ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఓ వైపు రైట్ వింగ్ సంస్థలు డిమాండ్ చేస్తుంటే ఆయనను కీర్తించడం ఏమిటని షిండే నిలదీశారు. "ఔరంగబేబు ఎవరు? మన రాష్ట్రంలో ఆయనన కీర్తించడానికి మనం ఎందుకు అనుమతించాలి? రాష్ట్ర చరిత్రలో ఆయన ఒక మాయని మచ్చ" అని ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మరాఠా రాజు ఛత్రపతి శంజీరాజేను ఇస్లాంలోకి మారాలని ఔరంగబేబు ఛాన్స్ ఇచ్చినా అందుకు శంభాజీ ఒప్పుకోలేదని, దీంతో ఆయనను చిత్రహింసపెట్టి మరీ చంపారని గుర్తుచేశారు. అమెరికా సైతం ఒసామా బిన్ లాడెన్‌ను ఎవరూ కీర్తించడానికి తావీయకుండా, సొంత గడ్డపై కాకుండా సముద్రం మధ్యలో అతని మృతదేహాన్ని పూడ్చేసిందని అన్నారు దేవేంద్ర ఫడ్నవిస్ పాలనను ఔరంగజేబు పాలనతో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్



సప్కల్ పోల్చడాన్ని కూడా షిండే తిప్పికొట్టారు. ఔరంగజేబు, ఫడ్నవిస్ ఒకటేనా అని నిలదీశారు. ఔరంగబేజు శత్రువుల పట్ల వ్యవహరించిన రీతిలో ఫడ్నవిస్ ఎప్పుడూ ఇతరుల పట్ల వ్యవహరించలేదని అన్నారు. ముఖ్యమంత్రి మీపట్ల అనుచితంగా ప్రవర్తించారా అని శివసేన (యూబీటీ) ఎమ్మెల్యే అనిల్ పరబ్ వైపు తిరిగి ప్రశ్నించారు.

**నాగపూర్‌లో హింస**

ఔరంగబేజ్ సమాధిని తొలిగించాలనే వీహెచ్‌పీ డిమాండ్ల మధ్య ఒక మతగ్రంథం తగులబెట్టారనే వదంతులు వ్యాప్తి చెందడంతో గత సోమవారం సాయంత్రం నాగపూర్ మహల్ ఏరియాలో హింసాకాండ చెలరేగింది. దుండగులు పలు వాహనాలు, ఆస్తులకు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో 50 మందికి పైగా అనుమానితులను పోలీసులు అరెస్టు చేశారు. నాగపూర్ హింసాకాండ ముందస్తు కుట్ర జరిగిందా అనే దానిపై విచారణ జరుపుతున్నామని, ఈ ఘటనలో 34 మంది పోలీసులు కూడా గాయపడ్డారని ఏక్‌నాథ్ షిండే తెలిపారు.

# పోలీసులే దొంగను నిద్రలేపారు

**కర్ణాటక:** అర్ధరాత్రి వేళ ఇంటి చోరీకి వచ్చిన దొంగ ఆరవేసిన టవల్, పంచను చోరీ చేసి పక్కింటి మీద నిద్రించగా, మంగళవారం ఉదయం పోలీసులు అతనిని నిద్రలేపి ఠాణాకు తీసుకెళ్లారు. నవ్వు పుట్టించే ఈ తమాషా సంఘటన శివమొగ్గ నగరంలో జరిగింది. వివరాలు.. నగర శివార్లలోని సోమినకొప్ప టీచర్స్ కాలనీలో కుమార్ అనే వ్యక్తి ఇంటి పై అంతస్తులోకి ఓ యువ దొంగ చొరబడ్డాడు. అక్కడ ఉన్న బీరువాను తెరిచి చూడగా అందులో ఏమీ దొరకలేదు. టవల్, పంచ తదితర దుస్తులను తీసుకుని పక్కింటి మిద్దెపైన వాటిని పరచుకుని నిద్రించాడు. తెల్లవారగానే కుమార్ ఇంటి పైభాగంలో ఆరవేసిన దుస్తుల కోసం రాగా, గది తలుపులు, బీరువా తలుపులు తెరిచి ఉండటం గమనించి ఆశ్చర్యపోయాడు. పోలీసులకు సమాచారమిచ్చాడు, వెంటనే పోలీసులు వచ్చి చూడగా పక్కింటిపై నిద్రిస్తున్న దొంగ కనిపించాడు. వినోబానగర ఎస్‌ఐ సునీల్, సిబ్బంది ఆ దొంగను నిద్ర లేపి పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు.



## భీమ్-యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు



ఢిల్లీ: కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. భారత్‌లో యూపీఐ లావాదేవీలు 210 లక్షల కోట్లకు చేరాయి. ఇందులో భాగంగా భీమ్-యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు ప్రకటించింది. ప్రతి రెండు వేల రూపాయల లోపు లావాదేవీలకు 0.15శాతం ఇన్సెంటివ్ అందించనుంది. దీంతో పాటు చిరు వ్యాపారుల్ని ప్రోత్సహించేందుకు రూ.1500 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్ నిర్ణయాలను కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయి. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేవు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు పెరుగుతున్నాయి. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోంది. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు ఛార్జీలు విధించడంలేదు'అని తెలిపారు. దీంతో పాటు పలు కీలక నిర్ణయ తీసుకుంది. వాటిల్లో

అసోంలో బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా యూరియా ఫ్యాక్టరీకి ఆమోదం
రూ.10,601 కోట్లతో అమ్మోనియా కాంప్లెక్స్ ఏర్పాటు
రూ.2,790 కోట్లతో దేశంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి పచ్చజెండా
గోకుల్ మిషన్‌కు రూ.3,400 కోట్లు కేటాయింపు
రూ.4,500 కోట్లతో మహారాష్ట్రలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు ఆమోదం

## ఆ డేటా రాష్ట్రాల పరిధిలో ఉంటుంది



ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవని కేంద్ర మంత్రి జిత్రేందర్ సింగ్ బుధవారం వెల్లడించారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఉద్యోగుల పదవీ విరమణతో ఉత్పన్నమయ్యే ఖాళీలను భర్తీ చేసే విధానం ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసులో మార్పులు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు.. సంస్థలు పదవీ విరమణ వయసులో మార్పులు చేయాలని కోరారా? అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. జాతీయ మండలి (జాయింట్ కన్సల్టేటివ్ మెకానిజం) సిబ్బంది వైపు నుంచి ఎలాంటి అధికారిక ప్రతిపాదన రాలేదన్నారు. కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు వివరాలు, పదవీ విరమణ వయసు తేడాలకు కారణాలను వివరించాలని కోరగా.. ఈ విషయం రాష్ట్రాల పరిధిలో ఉంటుందని.. అలాంటి డేటా ఏదీ కేంద్రం ఉండదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. గత కొద్దిరోజుల కిందట కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచనుందని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఈ వార్తలను కేంద్రం ఖండించింది. పదవీ విరమణ వయసును పెంచనున్నారని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఖాళీగా ఉన్న పోస్టులను సమయానుకూలంగా భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వలోని మంత్రిత్వ శాఖలు, ఆయా విభాగాలను ఆదేశిస్తున్నట్లు చెప్పింది.

## నాగపూర్ హింసాకాండ ప్రధాన సూత్రధారి అరెస్టు

నాగపూర్: మహారాష్ట్రలోని నాగపూర్‌లో మార్చి 17న రెండు గ్రూపుల మధ్య చెలరేగిన హింసాకాండ ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ హింసాకాండకు ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ఫాహీమ్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. షాహీమ్ ఖన్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో నితిన్ గడ్కరిపై పోటీ చేశారు. ఇంతవరకూ పోలీసులు 50 మందిని అరెస్టు చేయగా, నాగపూర్‌లోని 10 పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుసగా రెండవ రోజైన బుధవారంనాడు కూడా కర్ఫ్యూ కొనసాగిస్తున్నారు. కాగా, నాగపూర్‌లో ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ఇన్వెస్టిగేషన్ కొనసాగుతోందని డీసీపీ రాహులవ్ మక్నికర్ తెలిపారు. 10 పోలీసు బృందాలు ఇంతవరకూ 50 మంది దుండగులను అరెస్టు చేసినట్టు చెప్పారు. ఈ కేసులో 19 మంది నిందితులను జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు (జేఎంఎఫ్‌సీ) రిమాండ్‌కు పంపింది. నాగపూర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండను రాష్ట్ర హోం మంత్రి యోగేష్ కదమ్ ఖండించారు. ఇది చాలా సీరియస్ అంశమని చెప్పారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డీసీపీ స్థాయి అధికారులు, పోలీసు సిబ్బందిపై అనుచితంగా ప్రవర్తించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. గత మూడు నాలుగేళ్లుగా మహారాష్ట్రలో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులపై చర్యలను తీవ్రతరం చేశామన్నారు. కాగా, ప్రజలు ప్రశాంతతను పాటించాలని కాంగ్రెస్ ఎంపీ వర్ష గైక్వాడ్ కోరారు. పరిస్థితిని సాధారణ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రయత్నం కృషి చేయాలని, వాళ్ల నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా ప్రభుత్వం కట్టడి చేయాలని కోరారు. నాగపూర్ హింసాకాండలో ప్రమేయం ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని నేషనల్ కాగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ-ఎస్‌సీపీ) నేత రోహిత్ పవార్ సూచించారు.






హింసాకాండ ఇలా చెలరేగింది

మొఘల్ చక్రవర్తి ఔరంగబేబ్ సమాధి తొలగించాలనే డిమాండ్ నేపథ్యంలో ఒక మతానికి చెందిన పవిత్ర గ్రంథాన్ని తగులబెట్టారనే వదంతులు చెలరేగడంతో నాగపూర్‌లో పలు చోట్ల హింసాకాండ చెలరేగింది. హసన్‌పురి ఏరియాలో ఆందోళనకారులు రెచ్చిపోయారు. పలు వాహనాలను, ఆస్తులకు నిప్పుపెట్టారు. ర్యాపిడ్ కంట్రోల్ ఫోర్స్ రంగంలోకి దిగి పలువురిని అదుపులోనికి తీసుకుంది. ర్యాపిడ్ కంట్రోల్ ఫోర్స్‌లోని మహిళా పోలీసు అధికారిపై అల్లరిమూక అసభ్యంగా ప్రవర్తించినట్టు ఎఫ్‌ఐఆర్ సైతం నమోదైంది. ఈనెల17వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు మొదలైన హింసాకాండ రాత్రి 11.30 వరకూ కొనసాగింది.

# ఐపీఎల్లో అంపైర్ గా తన్మయ్ శ్రీవాస్తవ

భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ.. సహచరుడు త్వరలో జరిగే ఐపీఎల్లో అంపైర్ గా బాధ్యతలు స్వీకరించనున్నాడు. నిజానికి 2008 అండర్-19 వన్డే ప్రపంచకప్ సాధనలో తను కీలకపాత్ర కూడా పోషించాడు. అతను మరెవరో కాదు.. తన్మయ్ శ్రీవాస్తవ. కోహ్లీతోపాటే అండర్-19 ప్రపంచకప్ ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత ఐపీఎల్లోకి అడుగు పెట్టాడు. కింగ్స్ లెవన్ పంజాబ్ (పంజాబ్ కింగ్స్), డెక్కన్ చార్జర్స్, కోచీ టస్కర్స్ కేరళ తరపున ప్రాతినిథ్యం వహించాడు. అయితే మెగాటోర్నీలో విఫలం కావడంతో తను మళ్లీ ఈ వైపుకు రాలేదు. అయితే డొమెస్టిక్ క్రికెట్లో యూపీ తరపున 90 మ్యాచ్ లు ఆడి, 4900కిపైగా పరుగులు సాధించాడు. ఇక తాజాగా ఐపీఎల్లో అంపైర్ గా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. తన్మయ్ అంపైర్ గా ఎంపికైన విషయాన్ని యూపీ క్రికెట్ సంఘం అధికారికంగా వెల్లడించింది. సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. నిజమైన, అంకితభావం గల క్రికెటర్ ఫీల్డును వదలడని, ఒక మార్గం కాకుంటే మరో మార్గం ద్వారా ఆటలోనే ఉంటాడని తన్మయ్ గురించి ప్రశంసిస్తూ యూపీసీఏ ట్వీట్ చేసింది. ఇక అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో తన్మయ్ హీరోలా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ మ్యాచ్ లో వన్ డౌన్ లో బ్యాటింగ్ కు దిగి 46 పరుగులు చేశాడు. దీంతో భారత్ 159 పరుగులకు ఆలౌటైంది. ఆ తర్వాత బౌలర్లు సత్తా చాటారు. వర్షం కారణంగా కుదించిన మ్యాచ్ లో ప్రొటీస్ ను 25 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 102 పరుగులకు మాత్రమే పరిమితం చేశారు. దీంతో 12 పరుగులతో భారత్ విజయం సాధించింది. ఆ టోర్నీలో కెప్టెన్ గా వ్యవహరించిన కోహ్లీకి ఎనలేని గుర్తింపు వచ్చింది. దీంతో తను ఐపీఎల్లోకి ఆ తర్వాత భారత జట్టులోకి ఎంపికై, దిగ్గజ ప్లేయర్ గా గుర్తింపు పొందాడు. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 మరో మూడు రోజుల్లో ప్రారంభమవనుంది. తొలి మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ .. ఈనెల 22న కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది. తొలి మ్యాచ్ లోనే కోహ్లీ బరిలోకి దిగనుండటం విశేషం. అలాగే అదే రోజు కోల్ కతాలోనే ఐపీఎల్ ఆరంభ వేడుకలు



జరగుతాయి. అలాగే ఆ తర్వాతి రోజు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబద్ తో , రాజస్థాన్ రాయల్స్ ఢీకొననుంది. అలాగే అదే రోజు సాయంత్రం జరిగే మ్యాచ్ లో చిరకాల ప్రత్యర్థులు చెన్నై సూపర్ కింగ్స్ తో ముంబై ఇండియన్స్ ఆడనుంది.

# చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు మంజూరు!



ముంబై టీమిండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మలు విడాకులు తీసుకోవడం కన్ఫామ్ అయింది. గత కొన్ని నెలలుగా వీరి విడాకులపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారని తేలిపోయింది. ముంబై ఫ్యామిలీ కోర్టును వీరి విడాకుల అంశంపై తేల్చాలని బాంబే హైకోర్టు సూచించింది. క్రికెటర్ చాహల్, ధనశ్రీ వర్మ రెండున్నరేళ్ల నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద పరస్పర అంగీకారంతో విడాకులు మంజూరు చేయాలని వీరు ముంబై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 5, 2025న చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కారు. అయితే తమకు ఆరు నెలల గడువు వద్దని, ఇద్దరం పరస్పర అంగీకారంతోనే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యామిలీ కోర్టుకు తెలిపారు. డిసెంబర్ 2020లో కరోనా సమయంలో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. భేదాభిప్రాయాలు రావడం, తమ దారులు ఒకటి కాదని భావించిన ఈ జంట దాదాపు రెండున్నరేళ్లు నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. తమ దారులు వేరని, విడాకులు కావాలని ముంబై ఫ్యామిలీ కోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు. విడాకుల సందర్భంగా భార్య ధనశ్రీ వర్మకు చాహల్ రూ. 4.75 కోట్లు భరణంగా ఇవ్వాలని కోర్టు నిర్ణయించగా క్రికెటర్ అంగీకరించాడు. ఇందులో ఇప్పటికే రూ.2.37 కోట్లు చెల్లించగా.. మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. పరస్పర అంగీకారంతో విడిపోతున్నారని ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేయనుంది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద విడాకుల కోసం నిర్దేశించిన 6 నెలల గడువును రద్దు చేయాలని కోరుతూ యుజ్వేంద్ర చాహల్, అతని భార్య ధనశ్రీ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు బాంబే హైకోర్టు బుధవారం అనుమతించింది. చాహల్ ఐపీఎల్ పాల్గొంటారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రేపటిలోగా విడాకుల పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని ఏకసభ్య ధర్మాసనం జడ్జి జస్టిస్ మాధవ్ జాందార్ ఫ్యామిలీ కోర్టుకు సూచించారు. ఇక సోషల్ మీడియాలో భార్యాభర్తలిద్దరూ చాహల్, ధనశ్రీ వర్మ ఒకరినొకరు అన్ ఫాలో చేసుకున్నారు. ధనశ్రీతో దిగిన ఫోటోలను చాహల్ ఇటీవల డిలీట్ చేయగా, ధనశ్రీ వర్మ మాత్రం కొన్ని ఫొటోలను తన సోషల్ ఖాతాల్లో ఉంచింది. వీరు విడాకుల కోసం అప్లై చేసుకున్నారని, త్వరలోనే ప్రకటన చేస్తారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో వీరు విడాకులు తీసుకునేందుకు కోర్టును ఆశ్రయించడంతో విషయం కన్ఫామ్ అయింది. ఇక ఐపీఎల్లో చాహల్ పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగనున్నాడు. రూ.18 కోట్లతో పంజాబ్ మేనేజ మెంట్ గత ఏడాది చివర్లో జరిగిన మేగా వేలంలో చాహల్ ను కొనుగోలు చేసింది. మార్చి 22 నుంచి ఐపీఎల్ తాజా ఎడిషన్ ప్రారంభమవుతుంది.

## 13 స్టేడియాల్లో ఐపీఎల్ ఓపెనింగ్ సెలబ్రేషన్స్ ప్లాన్ చేస్తున్న బీసీసీఐ

2025 ఐపీఎల్?కు మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్?కతా- బెంగళూరు మ్యాచ్?తో ఈ మెగా లీగ్?కు తెర లేవనుంది. దీంతో బీసీసీఐ ఇప్పటికే ఈ టోర్నీ ఏర్పాట్లను చకచకా చేసేస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి కూడా ఓపెనింగ్ సెర్మనీని బీసీసీఐ గ్రాండ్?గా ప్లాన్ చేస్తోంది. మ్యూజిక్ కాన్సర్ట్, డ్యాన్స్ ఈవెంట్? ఉండనున్నాయి. ఈ ఈవెంట్?లో బాలీవుడ్?కు చెందిన ప్రముఖ తారలు హాజరై సందడి చేయనున్నారు.ఈసారి టోర్నీకి మొత్తం 13 స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే ప్రతీ ఏడాది టోర్నీలో తొలి మ్యాచ్?కు మాత్రమే ఓపెనింగ్? సెర్మనీ ఉంటుంది. కానీ, ఈసారి టోర్నీకి వేదిక కానున్న అన్ని స్టేడియాల్లో ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించాలని బోర్డు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా స్టేడియాల్లో జరగనున్న తొలి మ్యాచ్?లో ఈవెంట్? ఉంటుందని తెలిసింది. ఓపెనింగ్ మ్యాచ్?కే కాకుండా ప్రతీ స్టేడియంలో ప్రేక్షకులు ఈ అనుభూతి పొందేందుకే ఈ నిర్ణయ తీసుకోనున్నట్లు సమాచారం. 'మార్చి 22న కోల్?కతా వేదికగా కేకేఆర్- ఆర్సీబీ మ్యాచ్?తో టోర్నీ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్?కు ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది. ఈ ఈవెంట్?కు బాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొని సందడి చేయనున్నారు. ఈసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇచ్చేందుకు ప్రతీ స్టేడియంలో జరగనున్న తొలి మ్యాచ్?లో ఈవెంట్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ టోర్నీకి ఆతిథ్యమివ్వనున్న అన్ని స్టేడియాల్లో ఈ ఈవెంట్?లు ఉంటాయి. ఇందులో సాంస్కృతిక, కల్చరల్ ఈవెంట్స్ ప్రదర్శన ఉంటుంది ' అని ఈవెంట్ ఆర్గనైజర్ ఒకరు స్టార్?స్పోర్ట్స్?తో చెప్పారు.



## బాల్ బాయ్ కెప్టెన్ వరకు..

ఐపీఎల్ అరంగేట్ర సీజన్‌లో తాను బాల్ బాయ్‌గా వ్యవహరించానని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఐపీఎల్ 2008 సీజన్‌లో వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మధ్య జరిగిన మ్యాచ్‌ను బాల్ బాయ్‌గా దగ్గరుండి చూశానని గుర్తు చేసుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని చెప్పుకొచ్చాడు. ఆ మ్యాచ్‌లో ఆర్‌సీబీ తరఫున బరిలోకి దిగినరాస్ టేలర్‌తో మాట్లాడానని తెలిపాడు.'నేను గల్లీ క్రికెట్ ఆడుతూ పెరిగాను. ముంబై అండర్ 14కు ఆడుతున్న సమయంలో మా జట్టులోని అందరికి బాల్ బాయ్స్‌గా బాధ్యతలు అప్పగించారు. అదే నాకు ఐపీఎల్‌లో తొలి ఎంట్రీ. ఆ సమయంలో నేను కాస్త భయపడ్డాను. అప్పుడు నా స్నేహితులంతా ఆటగాళ్ల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. నేను కూడా వారిని అనుసరించాను. అప్పట్లో రాస్ టేలర్ అంటే నాకు చాలా ఇష్టం. అతని దగ్గరకు వెళ్లి నేను మీ అభిమానినని చెప్పాను. అతను నాతో మాట్లాడాడు. నాకు థ్యాంక్స్ కూడా చెప్పాడు. అప్పట్లో ఆటగాళ్లు బ్యాట్ లేదా గ్లౌజ్‌లు ఇచ్చేవారు. నాకు కూడా వాటిని అడగాలని ఉన్నా..సిగ్గుతో అడగలేదు.అదే మ్యాచ్‌లో ఇర్ఫాన్ పఠాన్‌తో మాట్లాడే అవకాశం దక్కింది. లాంగాన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న అతను మా పక్కన కూర్చొని మాట్లాడాడు. మ్యాచ్‌ను ఆస్వాదిస్తున్నారా? అని అడిగాడు. మేం చాలా ఎంజాయ్ చేస్తున్నామని, అతన్ని చూసి థ్రిల్ అవుతున్నామని చెప్పాం. ఆ సమయంలో ఇర్ఫాన్ పఠాన్‌కు చాలా క్రేజ్ ఉండేది. అప్పుడు పంజాబ్ జట్టులో యువరాజ్ సింగ్ కూడా ఉన్నాడు. ఇది జరిగి చాలా ఏళ్లు అవుతున్నా నాకు ఇంకా గుర్తుంది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు. 2015లో ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసిన శ్రేయస్ అయ్యర్.. ఇప్పటి వరకు 32.33 సగటుతో 3127 పరుగులు చేశాడు. ఇందులో 21 హాఫ్ సెంచరీలుఉన్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, కేకేఆర్‌కు ఆడిన అతను.. తాజా సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌ను నడిపించబోతున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో కెప్టెన్‌గా కేకేఆర్‌కు టైటిల్ అందించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌కు మార్చి 22న తెరలేవనుండగా.. మార్చి 25న గుజరాత్ టైటాన్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో పంజాబ్ కింగ్స్ టైటిల్ వేటను ప్రారంభించనుంది.

## మళ్లీ 75,000 పైకి సెన్సెక్స్



ముంబై: భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు మంగళవారం భారీ లాభాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ ఏకంగా 1,131.31 పాయింట్ల (1.53 శాతం) వృద్ధితో 75,301.26 వద్దకు చేరుకుంది. నిఫ్టీ 325.55 పాయింట్లు (1.45 శాతం) బలపడి 22,834.30 వద్ద స్థిరపడింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడనుందన్న అంచనాలు, ఫెడ్ రేట్ల తగ్గింపు ఆశలు, అమెరికా, చైనాలో రిటైల్ విక్రయాల తాజా గణాంకాలు అత్యంత సానుకూలంగా ఉండటంతో అంతర్జాతీయ మార్కెట్లలో ట్రేడింగ్ ట్రెండ్ బుల్లిషగా మారింది. దాంతో దేశీయ మదుపరులూ జోరుగా కొనుగోళ్లకు పాల్పడటం సూచీల ర్యాలీకి ప్రధానంగా దోహదపడింది. ముడి చమురు సెగలు కాస్త తగ్గడంతో పాటు డాలర్ సూచీ బలహీనపడటం కూడా మార్కెట్లకు కలిసివచ్చింది. క్రితం సెషన్‌లోనూ సూచీలు మోస్తరుగా లాభపడ్డాయి. గడిచిన రెండు రోజుల్లో ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8.67 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.399.85 లక్షల కోట్లకు (4.61 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. మంగళవారం ఒక్కరోజే మార్కెట్ సంపద రూ.7 లక్షల కోట్ల మేర పుంజుకుంది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 26 రాణించాయి.

## ఈ నెలాఖరు నాటికి ఆరోగ్య బీమాలోకి ఎల్ఐసీ

ముంబై: వచ్చే రెండు వారాల్లో ఓ ఆరోగ్య బీమా సంస్థలో వాటా కొనుగోలు చేయనున్నట్లు ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ఎండీ, సీఈఓ సిద్ధార్థ మొహంతి తెలిపారు. అయితే, ఏ కంపెనీలో వాటా కొనుగోలు చేయబోతున్న విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. వాటా కొనుగోలుకు సంబంధించి చర్చలు తుది దశలో ఉన్నాయని, ఈ నెలాఖరు నాటికి ఒప్పందం కుదరవచ్చని మొహంతి ధీమా వ్యక్తం చేశారు. అయితే, ఆరోగ్య బీమా కంపెనీలో ఎల్ఐసీ మెజారిటీ వాటా (51 శాతం, అంతకుపైగా) మాత్రం కొనుగోలు చేయబోదని స్పష్టం చేశారు. మంగళవారం 'జీసీఏ25' కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ విషయాల్ని వెల్లడించారు.

ఎంత వాటా కొనుగోలు చేయాలనేది ఎల్ఐసీ బోర్డు నిర్ణయంతో పాటు లక్షిత ఆరోగ్య బీమా సంస్థ మార్కెట్ విలువపై ఆధారపడి ఉంటుందన్నారు. ప్రస్తుతం జీవిత కంపెనీలు ఆరోగ్య బీమా కవరేజీ ఆఫర్ చేసేందుకు అనుమతి లేదు. అయితే, బీమా కంపెనీలు జీవిత, ఆరోగ్య, సాధారణ బీమా సేవలందించేందుకు వీలుగా కాంపొజిట్ లైసెన్సులను ప్రవేశపెట్టాలని ఇండస్ట్రీ వర్గాలు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశాయి. ఇందుకు సంబంధించి ఈసారి బడ్జెట్లో ప్రకటన వెలువడవచ్చని మార్కెట్ వర్గాలు భావించినప్పటికీ, అది జరగలేదు.

LIC

## అమరావతి, తిరుపతి, విశాఖలో లులు మాల్స్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, ఆధ్యాత్మిక నగరం తిరుపతి, సాగర నగరం విశాఖపట్నంలలో మాల్స్ ఏర్పాటు చేసేందుకు లులు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని మంత్రివర్గ సమావేశంలో వెల్లడించారు. నిజానికి 2014-19 మధ్య అప్పటి చంద్రబాబు ప్రభుత్వం విశాఖపట్నం సాగర తీరంలో లులు మాల్‌కు స్థలం కేటాయించింది. అయితే, ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో అది కాస్త హైదరాబాద్‌కు తరలిపోయింది. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రానికి వచ్చేందుకు ఆ సంస్థ అంగీకారం తెలిపింది. వైజాగ్‌లో మాల్ ఏర్పాటు ప్రతిపాదనకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమ్మతి తెలియజేసింది. దానికి కేబినెట్ ఇప్పుడు ఆమోదం తెలిపింది.

కాగా, రాజధాని అమరావతి నిర్మాణ పనుల్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా పునఃప్రారంభించబోతున్నట్టు ఇటీవల ప్రభుత్వం తెలిపింది. ఇదే విషయాన్ని మంత్రివర్గానికి తెలియజేశారు. ప్రధాని మోదీని ఆహ్వానించేందుకు చంద్రబాబు నేటి సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ప్రధానితోపాటు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా చంద్రబాబు కలుస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ పథకాలు, కార్యక్రమాల కింద రాష్ట్రానికి పెండింగ్‌లో ఉన్న నిధుల జాబితాను తీసుకెళ్లనున్నారు. వాటికి నిధులు విడుదల చేయాల్సిందిగా నిర్మలను కోరనున్నారు.



# చిరంజీవికి ముద్దు ఇచ్చిన అభిమాని



తరాలు మారిన మెగాస్టార్ క్రేజ్ ఏమాత్రం తగ్గదు. ఆయన సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతూనే ఉంటాయి. మెగాస్టార్ చిరంజీవి జర్నీ దాదాపు ఐదు దశాబ్దాలుగా సాగుతుంది. చిరంజీవి 1978లో నటుడిగా మారారు. పునాదిరాళు చిత్రంలో నటించి నటుడిగా మారిన చిరంజీవి ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. మెగాస్టార్‌గా ఇండస్ట్రీని ఏలుతున్నారు. ఇప్పటికీ చిరంజీవి యువకులకి పోటీగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. ఇక ఆయన అభిమాన గణం రోజు రోజుకి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఆయనకి మన ఇండియాలోనే కాదు విదేశాలలోను భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అమెరికాలో ఉన్న డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుకొండ మెగాస్టార్ చిరంజీవికి డై హార్డ్ ఫ్యాన్ కాగా, ఆయన తన టెస్లా కారుకు 'మెగాస్టార్' అని వచ్చేలా నంబర్ ప్లేట్ వేయించుకున్నాడు. టోటల్ టెక్సాస్ లో చూస్తే ఈ నంబర్ ప్లేట్ ఉన్న కారు ఇదొక్కటే ఉంటుంది. మనోడు చిరంజీవిపై ఎప్పటికప్పుడు తన అభిమానం చూపిస్తూ ఉంటారు. ఇక చిరంజీవి రీసెంట్‌గా యూకే పార్లమెంట్‌లో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకోవడానికి లండన్ వెళ్లారు. ఆయన హీత్రూ విమానాశ్రయంలో దిగగానే, అభిమానులు, తెలుగు ప్రవాసులు చిరుకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడికి భారీగా చేరుకున్నారు. అయితే ఒక మహిళా అభిమాని చిరంజీవి బుగ్గపై ముద్దు పెట్టుకోవడం ద్వారా తన అభిమానాన్ని చాటుకుంది.. ఇప్పుడు ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిరంజీవిని ముద్దు పెట్టుకున్న మహిళ కుమారుడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "చిన్నప్పుడు, నేను చిరంజీవిని కలవాలని పట్టుబట్టేవాడిని. ఈరోజు, నా తల్లిని అతనిని కలవడానికి తీసుకెళ్లాను" అని రాసుకొచ్చారు. ఈ పిక్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. అయితే మహిళా అభిమాని ముద్దు పెడుతున్న సమయంలో చిరు చిన్న చిరునవ్వు నవ్వడం ఫోటోలో గమనించవచ్చు. ఇక బుధవారం సాయంత్రం చిరంజీవిని యూకే పార్లమెంట్‌లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించనున్నారు. నాలుగు దశాబ్దాలుగా సినిమా, సామాజిక సేవకు ఆయన చేసిన కృషికి గాను ఆయనకి ఈ గుర్తింపు దక్కింది.

# వరుస సినిమాలలో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి



మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది.హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.

# పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదల రెండో సినిమా



మెగా డాటర్ నిహారిక కొణిదల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో రెండో సినిమాకు సిద్ధమవుతున్నారు. ఈ బ్యానర్‌లో గతేడాది మొదటి సినిమాగా కమిటీ కుర్రోళ్లు అనే చిత్రం వచ్చిన విషయం తెలిసిందే. నిర్మాతగా నిహారిక తొలి చిత్రంతోనే గ్రాండ్ సక్సెస్ అందుకున్నారు. ఇప్పుడు రెండో సినిమాను ఫిమేల్ డైరెక్టర్ మానస శర్మతో చేయబోతున్నారు.మానస శర్మ గతంలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో క్రియేటివ్ డైరెక్టర్ గా 'ఒక చిన్న ఫ్యామిలి స్టోరీ' (జీ5 వెబ్ సిరీస్), అలాగే డైరెక్టర్ గా 'బెంచ్ లైఫ్' (సోనీ లివ్ వెబ్ సిరీస్) చేశారు. ఇప్పుడు మానస శర్మ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో 3వ ప్రాజెక్టుగా ఫీచర్ ఫిల్మ్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# కీర్తి సురేష్.. ఈసారి మరింత రొమాన్స్



తెలుగు సినీ ప్రియులకు జెట్ స్పీడ్ లో దగ్గరైన స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్, గత కొంతకాలంగా తన కెరీర్‌ను భిన్నమైన ట్రాక్ లో హైలెట్ చేసుకుంటోంది. సౌత్‌లో పలు సక్సెస్‌ఫుల్ ప్రాజెక్టులు చేసిన తర్వాత, ఆమె బాలీవుడ్ వైపు అడుగులు వేస్తోంది. 'మహానటి' వంటి క్లాసిక్ హిట్ తర్వాత కీర్తి కెరీర్‌కు భారీ మార్పు వచ్చింది. ముఖ్యంగా, సౌత్ ఇండస్ట్రీలోనే కాకుండా ఇతర పరిశ్రమల్లోనూ తన పరిధిని విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం కీర్తి హిందీలో క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. అందులో గత ఏడాది వచ్చిన 'బేబీ జాన్' అంతగా హిట్ కాలేదు, ఈ సినిమా అట్లీ నిర్మాణంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ నష్టాలను మిగిల్చింది. మరోవైపు 'అక్క' అనే సినిమాలో నటిస్తోంది. ఇందులో రాధికా ఆప్టే, తను ఆజ్మి, దీప్తి సాల్వీలతో కలిసి ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రం సౌత్ ఇండియన్ బ్యాక్‌డ్రాప్‌లో ఉన్న మహిళా గ్యాంగ్‌స్టర్స్ కథగా హైలెట్ అవుతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించి వచ్చిన టీజర్ కీర్తి పాత్రకు మంచి హైప్ క్రియేట్ చేసింది. ఇదిలా ఉంటే, కీర్తి ఇప్పుడు బాలీవుడ్‌లో కొత్త కోణాన్ని ఎక్స్‌ప్లోర్ చేయడానికి సిద్ధమవుతోంది. రీసెంట్‌గా ఆమె ఒక రొమాంటిక్ కామెడీ సినిమాలో నటించేందుకు చర్చలు జరుపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. గతంలో ఆమె 'నేను శైలజ', 'నేను లోకల్', 'రంగ్‌దే' వంటి సినిమాల్లో లవబుల్ పాత్రలు పోషించి, ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో కూడా అలాంటి ఫన్ అండ్ లైట్‌హార్టెడ్ పాత్రను చేయబోతోందని తెలుస్తోంది. సినిమా కథ, ఇతర నటీనటుల వివరాలు ఇంకా రివీల్ చేయలేదు కానీ, ఇది ఆమెకు హిందీ మార్కెట్‌లో మంచి అవకాశంగా మారవచ్చనే అంచనాలు ఉన్నాయి.గతంలో కంటే ఈసారి రొమాంటిక్ డోస్ కాస్త ఎక్కువగానే ఉంటుందట. కీర్తి కెరీర్‌లో లేటెస్ట్ మార్పులు చూస్తుంటే, ఆమె తెలుగులోనే కాకుండా తమిళం, హిందీలోనూ తన స్థాయిని పెంచుకోవడానికి కృషి చేస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో మరోకొన్ని సౌత్ సినిమాలు కూడా ఉన్నాయి. సౌత్‌లో మంచి కమర్షియల్ సినిమాలే కాకుండా, కంటెంట్ బేస్డ్ ఫిల్మ్స్‌పై కూడా ఫోకస్ పెట్టింది. బాలీవుడ్‌లో తనకు సరైన స్థానం సంపాదించుకోవాలంటే, వరుసగా మంచి కథల్ని ఎంచుకోవడం ఎంతో ముఖ్యం.ఈ కొత్త ప్రయోగం కీర్తి సురేష్‌కి ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి. ఇప్పటికే బాలీవుడ్‌లో హిట్ హీరోయిన్ల మధ్య హెల్తీ కాంపిటేషన్ ఉంది. కానీ కీర్తి తన మల్టీ టాలెంటెడ్ పెర్ఫార్మెన్స్‌తో అక్కడ సక్సెస్ అవుతుందా అనే ప్రశ్నకు సమాధానం రాబోయే రోజుల్లో తెలుస్తుంది. మొత్తానికి, రొమాంటిక్ కామెడీతో బాలీవుడ్ ప్రేక్షకులకు కొత్త కీర్తిని పరిచయం చేసే ప్రయత్నం ఆమె చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# మోహన్ బాబు పుట్టినరోజు... మనోజ్ ఎమోషనల్ పోస్ట్!

మీతో కలిసి ఉండే క్షణాల కోసం ఎదురుచూస్తున్నా అంటూ భావోద్వేగ పోస్ట్ తన తండ్రి, నటుడు మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా కుమారుడు మంచు మనోజ్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్టు పెట్టారు. తండ్రికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ మనోజ్ చేసిన ట్వీట్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. "పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మనమంతా కలిసి వేడుకలను చేసుకునే ఈరోజు మీ పక్కన ఉండే అవకాశాన్ని కోల్పోయాం. మీతో కలిసి ఉండే క్షణాల కోసం ఎదురుచూస్తున్నా. లవ్ యూ" అంటూ మనోజ్ భావోద్వేగపూరిత పోస్ట్ పెట్టారు. దీనికి ఒక ఫొటోతో పాటు వీడియోను మనోజ్ జోడించారు. ఇక ఇటీవల మంచు కుటుంబంలో గొడవల కారణంగా మనోజ్, మోహన్ బాబు మధ్య దూరం పెరిగిన విషయం తెలిసిందే. ఈ వివాదాల నేపథ్యంలో మనోజ్ పెట్టిన ఈ పోస్టు ఆసక్తికరంగా మారింది.



# మళ్లీ వస్తున్న 'ఆదిత్య 369'



%'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన సినిమా 'ఆదిత్య 369'. ప్రసిద్ధ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించగా, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీదేవి మూవీస్ సంస్థ నిర్మించిన చిత్రమిది. విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 11న గ్రాండ్‌గా రీ రిలీజ్ చేస్తున్నారు. 'ఆదిత్య 369' రీ రిలీజ్ సందర్భంగా శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ%ౌ%"ఈ చిత్రాన్ని 4కెలో డిజిటలైజ్ చేశాం. సౌండ్ కూడా 5.1 క్వాలిటీలోకి మార్చాము. ప్రసాద్స్ డిజిటల్ టీం ఆరు నెలల పాటు శ్రమించి చక్కటి అవుట్ పుట్ ఇచ్చారు. 34 ఏళ్ళ క్రితం జూలై 18, 1991న విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల్లో ఇప్పటికీ ఎంతో క్రేజ్ ఉంది. రీ రిలీజ్ చేస్తామని ప్రకటించగానే ఎంతో మంది విడుదల తేదీ కోసం ఆసక్తిని కనబరిచారు. అప్పట్లో ఇది చాలా అడ్వాన్స్ సినిమా. ఇప్పటి ట్రెండ్‌కి కూడా కనెక్ట్ అయ్యే సినిమా.'ఆదిత్య 369' చిత్రాన్ని నేను నిర్మించడానికి నాకెంతో సహకరించిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకి జీవితాంతం రుణపడి వుంటాను. ఇంత గొప్ప ప్రాజెక్టు నాకు ఇచ్చి నిర్మాతగా నన్ను ఎన్నో మెట్లు ఎక్కించిన నందమూరి బాలకృష్ణకి, సింగీతం శ్రీనివాసరావుకి ఇలా రీ రిలీజ్ చేస్తున్నామని చెబితే చాలా ఆనందపడ్డారు. అప్పట్లో నేను కొత్త నిర్మాత అయినా సరే నన్ను నమ్మి ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన బాలయ్య బాబుకి సదా కృతజ్ఞుడిని. శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా%ౌ% రెండు పాత్రల్లోనూ ఆయన అద్భుతమైన నటన కనబరిచారు. సినిమాలో చాలా అందంగా కనపడతారు. ఆయన నటనలో రాజసం ఉట్టిపడుతుంది. కథకుడిగా, దర్శకుడిగా సింగీతం శ్రీనివాసరావు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిత్రమిది. ఇటువంటి కథా ఆలోచన ఆయనకు రావడమే కాదు, తెలుగు తెరపై అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ నభూతో నభవిష్యత్ అనే రీతిలో ఈ సినిమాని తీర్చిదిద్దారు.